



చీకటిపడ్డా తిరుపతయ్య చెరువుకట్ట దిగిరాలేదు.

**కట్టమీద ఆవైపూ ఈ వైపూ చాలా దూరం సిమెంటు రేలింగు ఏర్పాటు చేసింది మునిసిపాలిటీ.**

'పర్వాలేదు. ఈమాత్రం సొగసు చేయాలన్న మంచి ఆలోచనైనా వచ్చింది!' అనుకున్నాడు తిరుపతయ్య.

తూర్పువైపు రేలింగుని ఆనుకు నిలబడ్డ అతను అలా ఇంకా ముందుకు దృష్టి సారించాడు.

బోడితలలమాదిరి బూడిద రంగులో లీలగా కనిపిస్తున్నాయి దూరంగా నల్లమల కొండల వరుస.

దూరంగానే మునిసిపాలిటీవారి సమ్మర్ స్టోరేజి టాంకుమీది లైట్లు మినుకుమినుకుమంటూ కనిపించాయి.

ఇటు తిరిగాడు. అటు దక్షిణం నుండి పడమట వాయవ్యం వరకూ చూపుల్ని సారించాడు.

భవనాల వరుసలే వరుసలు! మిలమిలలాడే విద్యుద్దీపాల కాంతులే కాంతులు!

ఏదో అందం సంతరించుకున్న సుందరిలా తిరుపతయ్య మనసుని కాస్సేపు ఊగిసలాడించిందా సాయంకాలం తన ఊరి సౌందర్యం.

'నిజమే! ఎంత పెరిగిపోయింది ఊరు! తనకిప్పుడు దగ్గర దగ్గర డెబ్బయి వసంతాలు గడిచిపోయాయి. తాను పుట్టిందీ పెరిగిందీ ఇక్కడే ... తన చిన్నప్పుడూ, పెళ్లయ్యాకా, ఓ ఇద్దరమ్మాయిలూ, ఓ కొడుకూ కూడా కలిగేకా, ఇద్దరమ్మాయిలకీ పెళ్లిళ్లు చేశాక, మనుమలూ, మనుమరాళ్లూ కూడా కలిగాక ...'

తాత తండ్రులు చెమటోడ్చి సంపాదించి ఇచ్చిన నాలుగెకరాల చెరువుకింద మాగాణీ, రెండెకరాల తమలపాకుల తోటా నిరంతరమూ సేద్యం చేసుకుంటూ, ఆ చెరువు కట్టమీదే ఎన్ని వందలమార్లు తిరుపతయ్య నడిచాడో! ఎన్ని వందల సాయంత్రాలు ఆ చెరువు కట్టమీదే కూర్చునీ, కబుర్లాడీ ఆ నలుదిక్కుల అందాల్ని తనివిదీరా చూచాడో!

ఒక్కమారు అలా కొన్ని సంవత్సరాల

వెనక్కు వెళ్లాడు తిరుపతయ్య.

ఏ రోజు ఏ కాలంలో సాయంత్రంపూట చెరువు కట్టమీదకు వచ్చి నిలచినా తిరుపతయ్య మనసు పులకించిపోయేది.

గాలికి కదులుతూ సంగీతం వినిపించే చెరువులోని అలలు!

ఒక మధురమైన నీటి వాసనని మోసుకొచ్చి ముక్కులకందించే చల్లని గాలులు!

చెరువు తూర్పు కట్టనుండే ఆకాశమెత్తు పెరిగిన చెట్లు;

దూరంగా ఒళ్లంతా కాటుక పూసుకున్నట్లు నల్లమల అడవులు నిండిన కొండలు!

దక్షిణంగా అరటితోటలూ, ఆకుతోటలూ, చెరకు తోటలూ, నిండుగా పచ్చని వరిపొలాలూ;

అక్కడకూడా వనంలా దట్టంగా వరుసగా, గుంపుగా పెరిగిన మామిడి, వేపచెట్లూ.

అడపా దడపా తూర్పువైపు వెళుతోన్న రైలుబండీ!

పడమరవైపు సరుకులు మోసుకువెళ్లే గూడ్సు రైలూ...

గుంపు చెట్లమధ్యగా కేవలం రెండు సినిమా హాళ్ల పేర్ల వెలిగే లైట్లు మాత్రం కనిపించేవి.

ఊరు ఊరంతానూ ఏదో సుందరవనం మధ్య ఉన్న బృందావనంలా తోచేది.

ఒకటీ అరా అలా శ్రీశైలం వెళ్లే బస్సులో ... ఇటు మహానంది క్షేత్రంవైపు వెళ్లే లారీలో ...

చెరువూ, చెరువులో నీళ్లూ, అలలూ, కొండలూ, చెట్లూ, పొలాలూ ...

తిరుపతయ్యకు వాళ్ల పెద్దస్వామి వినిపించిన ఇంద్రప్రస్థపుర వర్ణన గుర్తుకు వచ్చి 'ఎంత అందంగా వుంది నా ఊరూ!' అని సంబరపడిపోయేవాడు.

కట్టమీద వందల యేళ్లనాటి రెండు చింతచెట్లూ రెండు వేపచెట్లూ ఉండేవి. వాటిచుట్టూ అరుగులుండేవి.

వాటిమీదే పొలం పనివాళ్లో, తోటల వాళ్లో మధ్యాహ్నాలు కూచొని చద్దులు తినేవారు.

ఆ చెరువునీళ్లు తాగేవారు. అవి తుంగభద్ర నీళ్లు.

'గంగా స్నానం తుంగా పానం' గుర్తుకు వచ్చేవి.

సాయంత్రాలు ఆ అరుగులే కచేరీలు అయ్యేవి. చీటీ పాటల వేదికలూ అయ్యేవి. విహారం వచ్చినవారికి ఆసనాలూ అయ్యేవి.

కట్టమీద మట్టిరోడ్డే! అక్కడ గుంతలు కూడా! పడమటివైపు కట్టకు పేర్చిన రాళ్లకటకమూ గర్భవతి కడుపులా ఇంత లావు ఉబ్బి ఎప్పుడు విరిగి మీద పడుతుందో, ఎప్పుడు చెరువు తెగి ఊరిమీదికి దండయాత్ర చేస్తుందో అన్నట్లుగా కనబడేది.

అయినా ... ఆ సాయంకాలాలు, ఆ మసక చీకట్లు ... ఆ కట్టమీద నిలబడితే ఊరు ఊరంతా అందంగా కనబడుతూ గుండెలనిండా తృప్తిని నింపేది.

తిరుపతయ్య వయస్సు ఐదో దశకంలోకి వచ్చేవరకూ ఆ అందాలకు గండి పడలేదు. ఆరో దశకంలో అడుగుపెట్టిన నాటినుండే ...

ఏ రోజా సాయంకాలాలు కట్టమీదకు పోయినా తిరుపతయ్యకు ఆనందం కానీ, ఆత్మ సంతృప్తి కానీ అందడంలేదు.

వర్షాకాలమైనా వానలు లేవు. చెరువులో నీళ్లూ లేవు. కెనాల్‌లో ప్రవాహం లేదు.

కొండలు బూడిద కుప్పల్లా కనిపిస్తున్నాయే తప్ప, నల్లమల అన్న పేరును సార్థకం చేసేవిలా లేవు.

దూరదూరంగా ఉన్న పల్లెలూ మినుకుమినుకుమంటూ కనిపించేలా ఎక్కడ వెదికినా కళ్లకెదురుగా ఒక్క వృక్షసంతానమూ లేదు.

ఊరంతా హరితవనంలా ఉండే వైనం మారి ఎత్తయిన భవంతులూ, పరుచుకున్న మిద్దెలూ మేడల్తో కాంక్రీటు వనంలా మారిపోయింది.

సాయంత్రమవుతూనే చల్లని గాలుల్తో తలలూపుతూ బాటసారులకి స్వాగతం పలికే చెట్ల బదులు కళ్లు మిటకరిస్తూ వెక్కిరించే దీపాల కాంతులు దర్శనమిస్తున్నాయి. కట్టకింది ప్రకాశం పార్కు ఆనాడు దట్టమైన పూలమొక్కల్తో, రేడియోలోంచి మధురమైన సంగీతంతో ఆహ్లాదమైన ఆనందం అందించేది.

రెండు నిలువెత్తు దెయ్యాల్లాగా వ్యాపించిన వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకులతో, ఎండి మోడులు వారిన చెట్లూ, కూలిన కాంపౌండు గోడలూ, మాసిన రేడియో రూమూ, నానాబికారుల నివాసంగా మారి డోకు కలిగించేలా కృశించిపోయింది పార్కు.

ఊర్లోనుండి మైకుల జోరుతో వినిపించే ఏమేమో చిత్ర విచిత్రమైన పాటల హోరుతో పార్కు రేడియో గొంతు మూగపోయింది.

పల్లె జనానికీ ఊరు జనానికీ వారం సంతకు అనువుగా ఉంటుందని ఉదార హృదయులు దానం చేసిన విశాలమైన ఆవరణ ఒక్కప్పుడెంత ప్రయోజనకరంగానో ఉండేది. ఎత్తయిన మర్రిచెట్లూ, వేపచెట్లూ, చింతచెట్లూ, వెనకా ముందూ నీటి కాలువలూ, కాలువలనానుకొని వరిపొలాలూ, ఆకుతోటలూ ... సాయంత్రం కాగానే గూళ్లు చేరే వేల పక్షుల కిలకిలారావాలూ ... ఓహ్! ఎంత మధుర మనోజ్ఞ దృశ్యమాలికలవి!

ఏమయ్యిందీ జనానికి?

నాగరికత పెరిగింది; విజ్ఞానం పెరిగింది;

అయితే? మనం ముందుకు నడుస్తున్నామా?

## జయంత్ బాధ!

"ఏ వృత్తిలో ఉన్నా సరే కష్టానికి తగ్గ ప్రతిఫలం, గుర్తింపు ఉన్నప్పుడే అది ప్రజలపరంగా కానీ, ప్రభుత్వపరంగా కానీ. జయంత్ తను దర్శకత్వం వహించిన 'బావగారూ బాగున్నారా?' చిత్రంలో చిరంజీవి నటన చాలా అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చిరంజీవి పాత్ర పరిచయం అయ్యే సందర్భంలో ప్రాణాలకు తెగించి సుమారు రెండువేల అడుగుల పైనుంచి దూకి తనను తాను నిరూపించుకున్నారు. నటుడిగా ఈ స్థితిలో ఉన్న ఏ నటుడూ అంత రిస్క్ తీసుకోడు. అవార్డుల ఎంపిక విషయంలో చాలా నిశితదృష్టి అవసరమనిపిస్తోంది. అది లేకపోతే నాలాంటి ఔత్సాహిక, సాంకేతిక నిపుణులకి నిరాశే మిగులుతుంది. ఆశించిన ఫలం చేతికందనప్పుడు బాధ మిగులుతుంది. అది సహజం!" అన్నాడు సీరియస్‌గా.

-ఐ.ఆర్.





## పాత్రలు పలకాలి!

'గణేశ్' చిత్రం తర్వాత, పరుచూరి బ్రదర్స్ చాలాకాలం తర్వాత పదునైన మాటలు - థియేటర్ నుంచి ఇంటికొచ్చాక కూడా ఆలోచింప చేసే మాటలు రాశారని మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది. ఈ సంవత్సరం ఉత్తమ సంభాషణా రచయితలుగా పరుచూరి బ్రదర్స్‌ని ఎంపిక చేయడం నిజంగా అభినందించగదగ్గ అంశం. 'గణేశ్' చిత్రం మరోసారి చూసి, అందులో పాత్రలు, ఆ పాత్రల పరంగా సమాజానికి ఎంతవరకూ ఎక్స్‌ట్రీమ్స్ వెళ్లి చెప్పచ్చో ఆ స్థాయిలో గొంతు విప్పారు రచయితలు.

పరుచూరి బ్రదర్స్ అలా మళ్లీ విజృంభించిన చిత్రం 'సమరసింహారెడ్డి'. చాలా తమాషాగా సమాజంలో కనిపించని కుళ్లు అంతా ఇమిడ్చి అందులో వినోదం జతచేసి ప్రేమ, రొమాన్స్ రంగరించి ఆంధ్రదేశంమీదకి వదిలారు; ఈరోజు సంచలనం సృష్టిస్తోంది. గోపాలకృష్ణ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "మంచి మాటలు రచయితల్లోంచి పుట్టవు. పాత్రల్లోంచే పుడతాయి. పాత్రల ఔచిత్యంలోంచి, సందర్భంలోనుంచి పుడతాయి." అంటూ, 'గణేశ్' చిత్రానికి పనిచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

-ఐ.ఆర్.

వెనక్కి ... మళ్లీ అనాగరిక ప్రపంచంలోకి అగాథ కూపాల్లోకి వెళుతున్నామా?

విజ్ఞానంతో వినాశాన్ని కోరి నెత్తికి తెచ్చుకోవటమేనా ఈనాటి మనిషి లక్షణం?

తిరుపతయ్య మనస్సు కకావికలమైపోయింది.

అతని కళ్లల్లో ఇంకా పొద్దటి దృశ్యం కదలాడుతూనే ఉంది.

పొలంవైపు వెళ్లాడు. ఆకలీ దప్పులతో నోళ్లు తెరుచుకున్న సోమాలియా జనం మాదిరీ, ఆకలితో ఏడ్చి ఏడ్చి ఉసురుడిగిన చంకలోని పిల్లను చూచి గుండె పగిలిన ఇథియోపియా స్త్రీ మాదిరీ బీటలువారిన శరీరంతో, విరిగి ముక్కలు చెక్కలయిన అభిమన్యుని రథంలా పొలం సాక్షాత్కరించింది.

ఏం చేయగలడు తాను?

అతి సాధారణ రైతన్న తాను. ఆర్థికపుష్టీ మంత్రశక్తీ ఏమీ లేనివాడు.

'భగవంతుడా! ఈ భూమితల్లిని కనికరింపవయ్యా! ఎండిన ఆమె నోటిని తడపవయ్యా! సెగలు పొగలు చిమ్మే ఆ తల్లి మండే మేనికి చల్లని వాననీరుతో స్నానం చేయించవయ్యా! ఆ తల్లి సల్లంగుంటే ఈ పిల్లలమూ బాగుంటాము' అని చేతులెత్తి ఆకాశంకేసి చూసి మొరపెట్టుకోవడం తప్ప ఏం చేతనవుతుంది కనుక!

అలా ఎన్నిమార్లు చేయలేదు?

అయినా దైవం కనికరిస్తేనా? ఎందుకు కనికరించటంలేదో తిరుపతయ్యకి అర్థం కాని విషయం.

ఈయేడు మరీ ఘోరమైపోయింది.

ఇంకా వేసవికాలమేననిపిస్తోంది. ఉదయ సాయంకాలాలూ ఉక్కపోతే! ఇంట్లో ఉన్నా, ఊరి బయట పోయినా శరీరంనిండా చెమటలు తప్ప శీతల సేవ అందడం లేదు.

ఏం పోగాలం వచ్చిందీ? మనుషులకా? లోకానికా?

కళ్లముందు ఎండిన తన పొలం తల్లి దీనరూపమే తాండవిస్తోంటే అక్కడుండలేక ఇంటికి నడిచాడు.

ఓ పదడుగులు నడిచాడో లేదో ... "ఓరి నాయనోయ్! ఎంతపని సేసినవురా సిన్నా!" అంటూ ఆ పక్కే కొంతదూరం పొలంలో ఏడ్పులూ పెడబొబ్బలూ వినిపించాయి.

మీది కండువా నెత్తికి చుట్టుకుని పరుగునా అక్కడకు వెళ్లాడు తిరుపతయ్య.

అక్కడ కనబడ్డ దారుణ దృశ్యంతో అలానే బురదలో కూలబడ్డాడు.

"అన్నా! అన్నా! ఓరన్నో! నీకేమైందన్నా!" అంటూ ఓ నడిమి వయసు స్త్రీ ఆయన ముఖంపట్టి తల పట్టి ఊపి ఊపి, ముఖాన మరెవరో నీళ్లు చల్లగా నెమ్మదిగా స్పృహలోకి వచ్చాడు తిరుపతయ్య.

"అమ్మీ! అమ్మీ! ఏమైందే సిన్నోడికి ... ఎందుకింత దారుణానికి పూనుకున్నాడే?" అంటూ ఏడ్చేశాడు.

పొలాల గట్లు పుల్లలేరుకుందికి, గడ్డీ గాదం కనిపిస్తుందేమో కోసుకు వెళదామనీ వచ్చిన కూలీలంతా గుమికూడారు. ఎక్కువ ఆడవాళ్లే. ఒకరిద్దరే మగవాళ్లు. వాళ్లు ఎవరికీ ఏమీ కారు. అందరూ రైతు కుటుంబాలవాళ్లు. అంతే! ఇంకా రైతు కుటుంబాలలో ఆత్మీయతలూ అనుబంధాలూ అంతగా చావలేదు.

అందరూ సిన్నోడి చావుకి కంట తడిపెట్టారు.

"మొన్ననే లగ్గం కూడా కురిదిందన్నా! ఇంతలోనే ఈడికీ సావొచ్చేసిందన్నా!" అంటూ సిన్నోడి తల్లి లబోదిబోమంటోంది.

"ఉన్నట్టుండి ఇంత పనెందుకు చేసినాడే అమ్మీ?" కళ్లల్లో నీళ్లద్దుకుంటూ అడిగాడు తిరుపతయ్య.

"గట్టుమీది రెండు చింతచెట్లూ ఆ మాదవరాయుడుగాడు తనవేనని పేచీ వేసుకున్నాడన్నా! సాన్రోజుల్నుండీ జరుగుతూండాది. సిన్నోడు కాదన్నాడు. ఈ పొలమూ, ఈ సెట్లూ ఐదారు తరాలనుండీ మావే! పత్తరాలూ వున్నాయి. దీన్లజోలికి రావద్దన్నాడు. ఆడేమో అలాయితే రేటికివ్వమన్నాడు. ఈడివ్వనన్నాడు. ఎన్నో ఏళ్ల నుండీ ఉన్నాయి. వాన వచ్చినా రాకున్నా పూస్తుండాయి కాస్తుండాయి. నీడనిస్తుండాయి. వాటంతటవే కూలిన్నాడమ్మితా అంతేనని కచ్చీగా సెప్పినాడు. ఆ యెదవనయ్యాలుగాడు ఊరికే ఉన్నాడాన్న! లగ్గం రాయించుకొద్దామని ఊరికెల్లి వచ్చేసరికి రెండు సెట్లూ నరికించుండు! ఉక్రోసంతో ఇంటిమీదికెల్లిన వీన్ని వాడి మనుసుల్తో తన్నించినాడు. పెద్దమనసులూ ఆ ముండాకొడుకు కెల్లే ... మనసిరిగినాది ... ఇంత పనీ సేసినాడు ... నన్నిడిచి పోయినాడన్నా!" అంటూ తల బాదుకుని బాదుకుని ఏడ్చింది.

"అమ్మీ! ఆ కట్టుతీసి కింద పండుకోపెట్టుదామే! మనం ఏమీ చేతకానివాళ్లం ... డబ్బులేనోళ్లం ... ఈ సంగతి పోలీసోళ్ల సెవుల బడితే ... ఇంకా కష్టమే!" అంటూ గొంతుకు బిగించిన టవల్ని తీసి పొలం నేలమీద పడుకోబెట్టాడు.

అందరూ ఒకేమాదిరిగా నిలబడ్డారు.

"సిన్నోడు పాము కరిచి చనిపోయినాడు!"

అంత్యక్రియిలు ముగిసేవరకూ అక్కడే ఉండి అందరూ ఇళ్లకు పోయాక చిన్నగా బయలుదేరి కట్టమీదకు వచ్చాడు.

వచ్చి నిలుచున్న తిరుపతయ్యకు మారిపోయిన ఊరి దృశ్యాలు ఇంకా కలతపెట్టాయి.

"ఈ మనుషులకి దురాశతో ఒళ్లంతా పుచ్చిపోతోంది. ఇంటిముందు కాస్త స్థలమున్నా, పెరడున్నా చెట్లు వేసుకునే వాళ్లంతా ... చెట్లన్నీ కొట్టేస్తున్నారు. ఇంటెనకాల పోర్షన్లు పోర్షన్లు ... ఇంటిముందరేమో అంగళ్లు! ఎంతా సాలడం లేదు. ఏపుగా చెట్లు పెరిగిన స్థలాలుంటే చాలు ... రియల్ ఎస్టేట్లు! ఈళ్ల బొందలో ఎస్టేట్లు! చెట్లు నరికివేయడం ... ప్లాట్లు చేసి అమ్మడం! డబ్బు దండుకోవడం ... ఏం? రేపు వానల్లేక పంటలు పండక ఏం తింటారూ? ఆ రూపాయలు నోట్లు నమలక తింటారా? ఊరంతా మిద్దెలేనైపోతే .... వానదేవున్ని పిలిచే నాథులెవరంటా? ఇప్పుడు వాన చుక్క లేకపాయె! చెర్లో నీళ్లు లేవు. తాగేందుకి బోరునీర్లు సప్లయి చేస్తోంది మునిసిపాలిటీ ... పంటపొలాలకో?"

తిరుపతయ్య ఒళ్లంతా చెమటతో తడిసిపోయింది. బాగా చీకటి పడింది. ఆకులల్లాడడంలేదు. బరువెక్కిన మనసుతో భారంగా అడుగులో అడుగు.వేస్తూ ఇంటిముఖం పట్టాడు.

ఇల్లు చేరేసరికి మొగసాలలోనే ఇంట్లోంచి కేకలూ పెడబొబ్బలూ వినిపించాయి తిరుపతయ్యకు.

ఆదుర్దా పడుతూ ఎవరికేమయిందో ననుకుంటూ గబగబా ఇంట్లోకి పరుగెత్తాడు.

"అవేం కుదరవు. ఈరోజు తాడో పేడో తేలాల్సిందే!" అంటున్నాడు మూడో కొడుకు కొండయ్య.

"తేల్చుకుందాం ... అదుగో ... వచ్చాడు చూడు పెద్దమనిషి... కానీ మరి!" అన్నాడు రెండోవాడు చంద్రయ్య.

"ఊరికే కేకలు వేసుకోవటం ఎందుకురా? ఆడవాళ్లు లక్ష అనుకుంటారు, కొట్లాడుకుంటారు. మనమూ కీచులాడుకోవటం ఏం బావుంటుందీ?" పెద్దకొడుకు నారాయణ సముదాయిస్తున్నట్లు అన్నాడు.

తిరుపతయ్యకేమీ అర్థం కాలేదు.

నెమ్మదిగా, దిగాలుపడి మొత్తనానుకు నిలబడి కొడుకుల ముఖాలవైపు దీనంగా కళ్లనిండా నీళ్లతో చూస్తున్న నిలబడున్న భార్య కొండమ్మ దగ్గరకు వెళ్లాడు. "ఏందే ఇదంతా?" అన్నాడు.

"ఏముందయ్యా ...! అయిపోయింది! మన పెద్దరికమూ, పెంచిన శ్రమా అన్నీ ఈ రోజుతో అయిపోయాయి. మన పద్ధతేమీ కోడళ్లకి నచ్చడంలేదంట!"

"అందుకనీ....?"

"బయటకు పోతారంట!"

"ఆఁ!" కాస్సేపు నోట మాట రాక బొమ్మలా నిలబడిపోయాడు తిరుపతయ్య. "ఊఁ ... రెక్కలు బాగా వచ్చాయి కదా! ఎగిరిపోతాయి పక్షులు. అంతే కదా! పొమ్మను! మనం పట్టి నిలిపితే మాత్రం ఉంటారా?" కండువా విదిలించి భుజంమీద వేసుకు లోపలికి పోబోయాడు.

"అది కాదయ్యా! ఊరికే బయటకు పొమ్మంటే ఎట్లా పోతాం?" నారాయణ అన్నాడు.

"ఏం? నీకు ఉద్యోగం ఉంది. నీవూ, నీ పెళ్లామూ, పిల్లలూ బతగ్గలరు... పొండి! దానికేం?"

"ఆఁ ... బావుందయ్యా! అన్నకు ఉద్యోగం ఉంది. నాకు రేషన్ షాపు ఉందీ, చిన్నోడికి అంగడుందీ ... వెళ్లిపొమంటావు. ఎట్లా పోతాం అవుంటే మటుకూ ...?" చంద్రయ్య కాస్త కటువుగా న్నాడు.

"అందుకనీ?"

"ఉన్నదేదో మా భాగం మాకు పంచివ్వు! మేం వెళ్లిపోతాం!" కొండయ్య ఖరాఖండిగా అడిగాడు.

"ఇంక మేమిక్కడ ఒక్క క్షణమూ ఉండం. అదేదో తేలాల్సిందే! అంతవరకూ పొయిలో పిల్లి లేవదీరోజు! ఎవరేం తెస్తున్నారో తెలీదు. ఏం వండాలో తెలీదు ... మాకిష్టమైనవి చేసేందుకూ వీలు లేదు. కొంచెం సేపయినా విశ్రాంతీ లేదు! ఎప్పుడూ పనీ పనీ పనీ! మేమేం గాసగాళ్లమా!" ముగ్గురు కోడళ్లూ వంతులు తీసుకుని విరుచుకుపడ్డారు.

తిరుపతయ్య అలసిన హృదయం ఆ దాడిని తట్టుకోలేక అక్కడే అలానే నెమ్మదిగా జారగిలి గోడనానుకు కూలబడ్డాడు.

కొండమ్మ కంగారుగా దగ్గర చేరి గుండెలు నిమిరింది. ఆయన భుజంమీది కండువాతో ముఖమంతా తుడిచింది. గబగబా లోపలికి పోయి మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది.

కొడుకులు ముగ్గురూ స్తంభాలనానుకుని శిలా ప్రతిమల్లా గుడ్లు మిటకరిస్తూ ఆ తంతు చూస్తున్నారే కానీ కాస్తయినా కదల్లేదు. నీళ్లు తాగి ముఖం తుడుచుకుంటూ తిరుపతయ్య భార్య ముఖంవైపు చూశాడు.

కొండమ్మ ఏడుస్తూ తిరుపతయ్య చేతులెత్తి తన ముఖం దాచుకుంది.

మౌనంగానే ఆమె వీపు నిమిరి ఓదారుస్తూ తిరుపతయ్య నెమ్మదిగా లేచి నిలబడ్డాడు.

కొండమ్మా లేచి ఆసరాగా ఆయన వెంట నడిచింది.

తిరుపతయ్య నెమ్మదిగా బయటికి నడిచి పోతూ, వాకిలి దగ్గర నిలిచాడు. వెనక్కి తిరిగి చూశాడు.

"తరతరాలుగా వస్తున్న నాలుగెకరాల మాగాణి, రెండెకరాల తోటా, ఇదుగో ఈ పాతకుక్కీ, మన ఆస్తి. ఆ రెండు ముసిలి ఎద్దులూ, ఆ పాతబండీ, ఆ నోరు లేని మూగ జీవాలు రెండు గేదెలూ నేను సంపాదించినవిరా ...

## అవార్డులకి ఆమడ దూరం!

హీరోగా, కమెడియన్‌గా బిజీగా ఉన్న ఆలీ తన కెరీర్‌ని చక్కగా కారెక్టర్ ఆర్టిస్ట్‌గా మలుచుకునే ప్రయత్నంలో పాత్రల ఎంపిక విషయంలో కానీ, పాత్రపోషణ విషయంలో కానీ తగిన శ్రద్ధ తీసుకుంటున్నాడు. ఇటీవల కలిసినప్పుడు **ఈ సంవత్సరం మీరు ప్రదర్శించిన కామెడీకి ఏ చిత్రానికీ కూడా అవార్డు రాక పోవడం పట్ల మీ అభిప్రాయం?** అని అడిగిందానికి ఆలీ తనదైన ధోరణిలో- "సార్! అవార్డులు కొందరికే వస్తాయి. అది రాసిపెట్టుకోవాలి. నేనేరోజూ అవార్డుల్ని గురించి ఆలోచించలేదు. ఆలోచించను. ముందు ఫుడ్....ఫుడ్డు కావాలి సార్! బిజీగా ఉండాలి. లేకపోతే ప్రేక్షకులు మరిచిపోతారు. పది సినిమాల్లో కనిపిస్తే, అదిగో, మా ఆలీగాడు! అని ప్రేక్షకులు ఈలలు వేసి కేరింతలు కొడితే అదీ...అదీ అసలు సిసలైన అవార్డుకింద లెక్క! అది చాలు! అంతకు మించి నందులు, ఏనుగులూ నా కెందుకు సార్! మోయలేను!" అన్నాడు నవ్వుతూనే.

-ఐ.ఆర్.



## అన్నయ్య అభినందన!

అరుదుగా తారసపడే సంఘటన ఇది. పవన్‌కల్యాణ్ మొదటి మూడు చిత్రాలతో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఓ సరికొత్త రికార్డు క్రియేట్ చేయడమే కాకుండా, 'తొలి ప్రేమ' చిత్రం కలెక్షన్స్ పబ్లిక్ టాక్ రూపంలో ఈ సంవత్సరం ఉత్తమ చిత్రంగా ఎంపికైంది.

పవన్ కల్యాణ్‌గురించి చిరంజీవి మాట్లాడుతూ - "యంగ్ టాలెంట్‌ని ప్రోత్సహించడం అవసరం. 'తొలి ప్రేమ' చిత్రం ద్వారా పవన్ యూత్‌ని తనవైపు తిప్పుకున్నాడు. ఈరోజు సక్సెస్‌ఫుల్ ట్రాక్‌మీద ఉన్నాడు. రేపు టాక్ మిస్సవుతుంది. అంతమాత్రానికే బాధపడకూడదు. నటుడు జీవితంలో సక్సెస్‌ని చూసి భయపడాలి! బాధ్యతను పెంచుకోవాలి! పవన్ విషయంలో ఈ ఎర్లీ సక్సెస్ నాలో అనూహ్యమైన భావనను కలగజేస్తోంది. సాటి నటుడిగా అభినందిస్తున్నాను. అన్నయ్యగా ఆశీర్వదిస్తున్నాను!" అని సభలో చెమర్చిన కళ్లతో చెబుతుండగా తండ్రిచాటు బిడ్డలా తలదించుకుని నిలబడ్డ పవన్ కల్యాణ్‌ని ఈ ఫొటోలో చూడవచ్చు.

-ఐ.ఆర్.



ఇన్నేళ్ల వ్యవసాయంలో నేను సంపాదించి కూడబెట్టిందంటూ ఏమీ లేదురా! వచ్చిన ఆదాయం మీ చదువులకీ, మీ పెళ్లిళ్లకీ, మీ అంగళ్ల పెట్టుబడులకీ చాలీ చాలక సరిపోయిందే తప్ప మా ఇద్దరికీ రోగం వచ్చినా రొష్టు వచ్చినా ... మహానుభావుడు రామలింగప్పనడిగి ఆయనిచ్చిన ఆయుర్వేదం మాత్రలు మింగి మీ కోసం బతికామురా ... అదిగో ఆ బయట పసులకొట్టం మా ఇద్దరికీ చాలు. మాకంటూ మేమేమీ తీసుకుని కూడా పోం ... లోపల ఆ చెక్క పెట్టెలోనే వీలునామా ఉంది. మా నాయనెందుకో రాయించిందే ... ఇలా జరుగుతుందని ముందే తెలుసేమో ... ఆ ఆస్తి నాకు గాకుండా నా కొడుకులకు దక్కాలని రాసిపోయినాడు పిచ్చితండ్రి. పుట్టబోయే మీమీద ఇంత ప్రేమ. ఆయన బతికుండి ఈ దృశ్యం చూసి ఉంటే ఎంత సంబర పడునో! మీ రెలా పంచుకుంటారో నాకు తెలియదు ... మీ ఇష్టం !" అంటూ కట్టుగుడ్డలతో కొండమ్మతోపాటు పసులకొట్టంలోకి నడిచాడు.

వస్తున్న ముసలిదంపతులవైపు ముసలి ఎడ్లూ, రెండు గేదెలూ ఆశగా చూశాయి.

వానల్లేక ఎక్కడా పచ్చగడ్డి అంటూ దొరక్క ఆ పసువులకి మేత అందడంలేదు.

కొండమ్మ వెళ్లి గేదెల మెడలు నిమురుతూ భోరున ఏడ్చింది.

తిరుపతయ్య ఎద్దుల ముకాలు గీరుతూ వాటి మెడల్ని కౌగలించుకుని కుమిలిపోయాడు.

"భగవంతుడా! వీటికైనా కాస్త కడుపునిండా మేత దొరికే మార్గం చూపరాదా?" అని మనసులోనే మొరపెట్టుకున్నాడు.

ఝుమ్మని దోమల సంగీతం. ఎడ్లమీదా, గేదెలమీదా వేలసంఖ్యలో దాడి చేస్తున్నాయి.

తిరుపతయ్య, కొండమ్మలయితే తట్టుకోలేకపోతున్నారు.

పశువులూ తిండిలేక ఎండిపోయి తోకల్ని అదిలించే శక్తి లేక ఉసూరుమంటున్నాయి. తిరుపతయ్య గాడిపట్టుకు మూలనున్న కొబ్బరీనెల పారక తీసుకుని పసువుల కొట్టం శుభ్రం చేయసాగాడు.

కొండమ్మ గజిబిజిగా ఉన్న గడ్డీ గాదం పెండా పాడూ అంతా రేకులతో ఓ మూలకు కుప్ప చేయసాగింది.

గంపకెత్తి బయట చల్లబోయింది.

"ఉండే! కాస్తుండు! పారవెయ్యవద్దు ... ఉండు!" అంటూ జేబులోని అగ్గిపెట్టె తీసి ఆ చెత్తనంటించాడు. మంటలు లేవకుండా ఊదరబెట్టాడు.

ఘాటైన పొగ కొట్టం నిండా కమ్ముకుంది. దోమలు కాస్తా పరారైనాయి. పసువులు కాస్త ఊపిరి పీల్చుకున్నాయి. నెమ్మదిగా కూలబడ్డాయి.

తిరుపతయ్య మచ్చుమీదున్న ఎండుగడ్డి పరకలు ఏరేరి పోగుచేసి ఆ గేదెలముందూ, ఎడ్లముందూ వేసి జాలిగా వాటివైపు చూశాడు. కాలే కడుపుకు గంజే పానకంలా ఆకలిగొన్న ఆ మూగజీవాల కడుపులకి ఆ ఎండుగడ్డే ఆప్యాయంగా కనబడి మెల్లగా మేయసాగాయి.

అంతలోనే పుత్రరత్నాలు తుఫాన్లా ఒక్కమారు విరుచుకుపడ్డారు.

"కాస్తన్నా బుద్ధి ఉండనవసరం లేదా? కొంపంతా పొగ చుట్టుకుపోయి ఊపిరాడకుండా ఉంది. మనుషులా, దున్నపోతులా మీరు? మేం బతకాలనుకున్నారా? ఊపిరాడక చావాలనుకున్నారా? ఏం పాడుబుద్ధీ ఇది?" అంటూ తలా ఓ బకెట్టుడూ, బిందెడూ నీళ్ల తెచ్చి ఆ చెత్తమీద చల్లారు.

అదారిపోయింది. వెంటనే మళ్లీ క్రమంగా దోమలదాడి మొదలయింది.

ముసలివాళ్లిద్దరూ మౌనంగా కళ్లద్దుకుంటూ కొట్టం బయటికి నడిచారు. ఎక్కడికెళ్లాలని?

ఏం కొడుకులు వీళ్లు? ఒక్కడికన్నా కన్న మమకారం లేదా? కట్టు గుడ్డలతో బయటికి వస్తున్నామే! ఈ దుప్పట్లు తీసుకోండీ, ఈ చాపలు పట్టండీ, ఈ పాత్రలు వాడుకోండీ అని ఒక్క కూత ఒక్కడినోటా రాలేదే! అన్నం తిని వెళ్లమనో ... ఈ తిండి ఎంగిలి చేయమనో కూడా లేదా?

భగవంతుడా ఏం పాపం చేసినాం? పాపమా? పొరబాటా? ఎందుకూ మనుషులిలా అయిపోతున్నారు?

ఎవడూ తన సౌఖ్యం చూచుకోవడమే కానీ, నా, తనా, పరా ఏమీ లేదా? అసలు కుటుంబాల్లో ప్రేమలూ, అనురాగాలూ, సంబంధాలూ ఇలా తగలబడుతున్నాయి కనుకేనా ... దేశమూ ఇలా సర్వనాశనమైపోతోంది?

"ఇంకా ఎక్కడికయ్యా? నా వల్ల కాదు! నేనింక నడవలేను!" హెచ్చరించింది కొండమ్మ.

తిరుపతయ్య హఠాత్తుగా ఆగాడు.

"ముందే అనకపోతివే! సానా దూరం వచ్చినాము. అదుగో, రాముల దేవలం ... అక్కడ కూర్చుందాం, పద!" తిరుపతయ్య కొండమ్మ చేయి పట్టుకు నడిపించాడు.

"రా, రా, తిరుపతయ్యా! ఇటు రావడమే మానుకున్నావు?" పూజారి రామశాస్త్రి ఆప్యాయంగా ఆహ్వానించాడు.

"వస్తున్నాం, సామీ! కాళ్లూ ముఖమూ కడుక్కుని వస్తాం!" అంటూ బయటే ఏర్పాటు చేసిన కుళాయివద్ద కాళ్లూ ముఖమూ కడుక్కుని ఇద్దరూ లోపలికి వెళ్లారు.

రామశాస్త్రి మహంగళహారతిచ్చి తీర్థం వేశాడిద్దరికీ.

"ప్రసాదమేమన్నా ఉందా సామీ?" తిరుపతయ్య అడిగాడు.

హారతిపళ్లెంలో తిరుపతయ్య ఎప్పుడైనా ఐదు

రూపాయలకు తక్కువ వేయడు. ఈ రోజేమీ వేయలేదు. ప్రసాదం ఇస్తే తీసుకోవడం తప్ప, నోరు విడచి అడగడు.

రామశాస్త్రి తిరుపతయ్య దంపతుల ముఖాల్లోకి పరిశీలనగా చూశాడు.

ఆ ముఖాల్లో గూడుకట్టిన విషాదం, మౌనంగా అభ్యర్థించే చూపులూ, ఆకలిగొన్న కళ్లూ రామశాస్త్రికి ఎన్నెన్నో విషయాలు తెలిపాయి.

"తిరుపతయ్యా! పొద్దుట్నుంచీ ఎంగిలి పడ్డట్టుగా లేరు?" అన్నాడంతే.

తిరుపతయ్య కండువా ముఖానికడ్డుపెట్టుకుంటూ, "సామీ! మాకింక ఈ రామయ్యే దిక్కు!" అంటూ బోరున ఏడ్చేశాడు. సముదాయించలేక కొండమ్మా ఏడ్చింది.

"రామా! తారకరామా! ఏమి లీలలయ్యా నీవి!" అంటూ రామశాస్త్రి గర్భగుడి తలుపులు వేసేశాడు.

"రండి, తిరుపతయ్యా! ఊఁ ...!" అంటూ ఓ మూల తన నివాసానికిచ్చిన గది వద్దకు వాళ్లను పిలుచుకువెళ్లాడు.

ఓ వైపు కూర్చోపెట్టి విస్తళ్లు వేశాడు. రెండు చెబులతో నీళ్లుంచాడు. లోపల్నుంచి రెండు పాత్రలు పట్టుకువచ్చాడు. ఒకదాన్లో అన్నం ఉంది, రెండోదాన్లో సాదకముంది. ఇద్దరికీ వడ్డించి "ఇక తృప్తిగా, కడుపునిండా తినండి!" అన్నాడు తృప్తిగా నవ్వుతూ.

"సామీ ...!" తిరుపతయ్య గొంతు వణుకుతూ జీరబోయింది. "మీకు ...." అన్నాడు నలుగుతూ.

"తిరుపతయ్యా! ఆస్తి గుంజుకుని తన్ని తగిలేసే పుత్రరత్నాల నిర్వాకం నాకు తెలుసు. చెట్టంత మనిషివి! నోరు తెరిచి ప్రసాదం అడిగిన నీ ఆకలి నాకు తెలియదా! కడుపునిండా మీరు తినండి! నాకు అరటిపళ్లున్నాయి. ఏం ఫర్వాలేదు, ఒక పూటకు తిండి లేకున్నా నేనేమీ చావను! నీ జీవితం నాకు తెలుసు. రైతన్నవి! పస్తుండకూడదు! భూమి తల్లి నీవు పస్తుంటే ఆక్రోశిస్తుంది. ఊ...ఊఁ... కానివ్వు!" అన్నాడు రామశాస్త్రి.

తిరుపతయ్య దంపతుల కళ్లనిండా కృతజ్ఞతా భాష్పాలే. ఆవురావురుమని తిన్నారు. ఇద్దరూ విస్తళ్లలో కావలసిగనే కొంత మిగిల్చారు.

"ఆ కాస్తా తినండి ... ఫర్వాలేదు కానీ ...!" రామశాస్త్రి అనునయంగా అన్నాడు.

"ఇంక చాలు సామీ! ఎక్కడేయాల విస్తర్లు!" అడిగాడు తిరుపతయ్య

"అదుగో, ఆ బయట తొట్లో!" చూపించాడు రామశాస్త్రి.

కొండమ్మ రెండు విస్తర్లలోదీ ఒకేదాన్లోకి సర్ది రెండాకులూ పొట్లంలా మడిచి లేచింది.

తిరుపతయ్యా ఆమెననుసరించాడు.

"ఆమె పోయొస్తుందిలే తిరుపతయ్యా!" శాస్త్రి అన్నాడు.

"లేదు సామీ! నేనూ వెళ్లాల. చీకటి కదా ... అది దారి తప్పుతుంది!"

"దారి తప్పడమేమిటి గోడవతలే కదా తొట్టె?" ఆశ్చర్యంగా అడిగాడు రామశాస్త్రి.

"అదీ ... సామీ .... మరి ..." తడబడ్డాడు తిరుపతయ్య.

"అయ్యా! ఇది పారేసేందుకు కాదయ్యా! తిండిలేక ఎండిన రెండెడ్లూ, గేదెలూ అలమటిస్తూ ఉన్నాయి. మా కడుపులు మీరు నింపినారు. మరి వాటికయ్యా? అందుకనీ ..." కొండమ్మ నిర్మొహమాటంగా చెప్పేసింది.

"తిరుపతయ్యా! రక్తం పంచుకుని పుట్టిన కొడుకులకి తల్లిదండ్రులమీద లేదు మమకారం! మూగజీవాలమీద నీ కనికరం ఎంత గొప్పదయ్యా! ఉండు ..." అంటూ అన్నం పాత్రలో అన్నమంతా ఆ విస్తర్లోకే తోడాడు. లోపలికి వెళ్లి ఐదారు అరటిపళ్లు తెచ్చి వేశాడు.

మూటతో వచ్చిన యజమానుల్ని చూచి నీరసంగా, జాలిగా లేచి నిలబడ్డాయి పశువులు.

దొరికింది కొంచెమైనా వాళ్ల ప్రేమకి పులకించినట్లు తృప్తిగా మేసి కృతజ్ఞతా సూచకంగా వాళ్లవైపుచూచి నెమ్మదిగా కాళ్లు ముడిచాయి. వాటి శరీరాలు నిమిరి తిరుపతయ్యా, కొండమ్మా మళ్లీ దేవళానికే వచ్చారు.

అరుగు చుట్టూ కటాంజనం ఉంది. లోపల వారికో చాప ఇచ్చాడు రామశాస్త్రి. తానూ ఓ చాప పరుచుకుని వాళ్లకి దూరంగా మరోవైపు నడుం వాల్చాడు.

"సామీ ... ఇదీ కథ!" అంటూ జరిగిందంతా చెప్పాడు తిరుపతయ్య.

"మేమిద్దరమే కాదు, మా నోరు లేని రెండెడ్లనీ, రెండు గేదెల్నీ ఈ రామయ్యకే అంకితం ... ఏం చేస్తావో ఏమో ... మాకింత ప్రసాదమూ, వాటికంత మేతా దొరికే ఏర్పాటు చెయ్ సామీ! మా పాలిట నీవే దేముడివి!" అన్నాడు వణికే గొంతుతో.

"తిరుపతయ్యా! మనిషి ఎంత స్వార్థపరుడో నీ కథే కాదు, నా కథా చెబుతుంది. లక్షలు సంపాదించినవాణ్ణి పౌరోహిత్యంలో. నా కొడుకులని నేను అంగలారిస్తే శఠగోపం పెట్టారు దరిద్రులు! అయినా నేను వెరవలేదే! ఇదుగో ఈ రాముని సేవలో హాయిగా ఉన్నాను. మీకేమీ దిగులక్కర్లేదు! నేనున్నాను, ఈ దేవుడిచ్చిందే అందరమూ తిందాం. సేవ చేసుకుంటూ ఉండండి ఇక్కడే!" అన్నాడు రామశాస్త్రి.

"సామీ ... చాలు! ఈ మాట చాలు! ఇక వానలు కురుస్తాయి సామీ!" అంటున్నాడు తిరుపతయ్య.

ఆకాశం అప్పుడే గర్జించింది! ■

## ప్రజల మెప్పు చాలు!

**రా**జశేఖర్ తమాషాగా మాట్లాడతాడు. నిజం! సూటిగా మాట్లాడుతున్నా, వచ్చీ రాని తెలుగులో మాట్లాడేసరికి అది హాస్య భరితంగానూ ఉంటుంది. ఆలోచింపచేస్తుంది కూడా!

నంది అవార్డుల నేపథ్యంలో పరిశ్రమలో అనేకులు అపశ్రుతులు వినిపిస్తున్నారు. ఇందులో బంధుత్వానికి, స్వార్థానికి పెద్దపీట వేయడం జరిగిందనీ, వాస్తవానికి సినిమాలు చూడటం మాట దేవుడెరుగు, ఎవరెవరికి ఏయే అవార్డు ఇవ్వాలన్నది ముందుగా ఊహించారని, అనుకున్న ప్రకారమే అవార్డుల పంపిణీ జరిగిపోయిందని పలువురు సినీ నటీనటులు, సాంకేతిక నిపుణులూ గట్టిగానే పట్టుపడుతున్నారు. అయితే ఇదే విషయం రాజశేఖర్ దగ్గర ప్రస్తావిస్తే, "అవునండీ! నేను మొదట్నించీ అవార్డు వస్తుందని ఆశపడటం, తీరా అవార్డుల ప్రకటన విన్న తరువాత నిరాశ చెందడమూ అలవాటైపోయింది. ఈ సంవత్సరం పరిశ్రమకి చెందిన సీనియర్ నిర్మాత, దర్శకులు 'శివయ్య' చిత్రంలో నా పెర్ఫామెన్స్‌కి అవార్డు వస్తుందని చెప్పారు. నా పెర్ఫామెన్స్‌కి వచ్చినా, రాకపోయినా చిత్రం సామాజిక స్పృహతో కూడుకున్న కథాంశంగల చిత్రం కనుక ఈ చిత్రాన్ని గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. గుర్తించకపోవడం శోచనీయం. అందుకనే నో ఎక్స్‌పెక్టేషన్స్! ప్రజలు మెచ్చిందే అసలు సిసలైన అవార్డు. అదే నటుడు పరిపూర్ణమైన తృప్తిని పొందే రివార్డు!"

-ఐ.ఆర్.

